ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

3
జయశంకర్ భూపాలపల్లి
ములుగు
శనివారం 6 ఏప్రిల్ 2024



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శనివారం సా : 6.36 గం.
సహర్ : ఆదివారం ఉ : 4.43 గం.



నీడ లేదు.. నీళ్లు లేవు..

పెరుగుతున్న ఉపాధి కూలీల సంఖ్య

ప్రస్తుతం వ్యవసాయ పనులు తుది దశకు చేరడంతో ఇన్నాళ్లు రైతుల వద్దకు పనులకు వెళ్లిన కూలీలు క్రమంగా ఉపాధి హామీ పనుల వైపు ఆసక్తి చూపుతున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో క్రమంగా ఉపాధి కూలీల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో వారం, పది రోజుల్లో యాసంగి పంటల పనులన్నీ పూర్తయ్యే అవకాశాలు ఉండడంతో రాబోయే రోజుల్లో కూలీల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అంటున్నారు. ఇప్పటికే భూపాలపల్లి జిల్లాలోని 242 గ్రామాలు, ములుగు జిల్లాలోని 9 మండలాల పరిధిలో ఉన్న 150కి పైగా గ్రామాల్లో ప్రస్తుతం ఉధృతంగా ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఇంకుడుగుంతలు, నీటి గుంతలు, చెక్‌డ్యామ్‌లు, కందకాల తవ్వకం, నీటి కుంటలు, నర్సరీల వంటి పనులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కూలీలకు అక్కడక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నప్పటికీ ఎండ బారి నుంచి ఉపశమనం పొందేందుకు ఎక్కడా టెంట్‌లను ఏర్పాటు చేయలేదు. తాగునీటి వసతికి సంబంధించి కూడా ఎలాంటి ఏర్పాట్లు లేవు. కానీ, తాగునీటి భత్యం కింద ఒక్కో కూలీకి రోజుకు రూ.2 అదనపు మొత్తాన్ని వేతనంతో కలిపి ఇస్తున్నారు.



తాడ్వాయిలో ఎండలోనే ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

- పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు రక్షణ కరువు
- వేసవి భత్యంపై అస్పష్టత
- అరకొర సౌకర్యాల మధ్య అవస్థలు
- తాగునీరు కూడా ఇళ్ల నుంచి తెచ్చుకోవాల్సిందే
- టెంట్ల ఏర్పాటును మరిచిన అధికారులు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఇదే దుస్థితి

భూపాలపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటలకే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. వడగాలులు బలంగానే వీస్తున్నాయి. దీంతో కూలీలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేయాల్సిన పరిస్థితి ఉంది. వ్యవసాయ పనులు ముగింపు దశకు రావడంతో కూలీలకు చేతినిండా పనులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు హాజరయ్యేలా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించింది. అయితే ఎండలు మండిపోతున్నా కూలీలకు రక్షణ ఏర్పాట్లు చేయడంలో మాత్రం డీఆర్‌డీఏ యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. వాస్తవానికి ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో డీఆర్‌డీఏ సిబ్బంది ప్రత్యేక కార్యాచరణ తయారుచేసి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. అయితే పని ప్రదేశాల్లో కనీస సదుపాయాల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులేమి లేకపోవడం వల్ల సంబంధిత మండలాల అధికారులకే ఈ బాధ్యతలను అప్పగించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎండలు మండిపోతున్న దృష్ట్యా కూలీలు పనిచేసే ప్రాంతాల్లో తాగునీరు, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కొంతసేపు సేద దీరడం కోసం టెంట్‌లను ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో ఇలాంటి ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈసారి మాత్రం అధికారులు ఆ దిశగా దృష్టి సారించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. ఇక కూలీలకు వేసవి భత్యం కింద ప్రత్యేక అలవెన్స్‌లను ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి సర్క్యులర్ రాలేదని చెప్పి అధికారులు చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఉపాధి కూలీలకు మార్చి నుంచి జూన్ నెల వరకు చేసిన పనిలో అదనంగా 15 నుంచి 30 శాతం మేరకు వేసవి భత్యం అందించేవారు. అయితే రెండేళ్ల క్రితం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి రావడంతో వేసవి భత్యం ఆగిపోయింది. మిగతా రాష్ట్రాల్లో ఇప్పటికీ కేంద్రం సాఫ్ట్‌వేర్‌తో సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు వేసవి భత్యం కింద ప్రత్యేక అలవెన్స్‌లను ఇస్తున్నారు.

జిల్లా	జాబ్ కార్డులు	పనిచేసే కూలీలు
భూపాలపల్లి	1,09,596	30,458
ములుగు	91,866	2,08,809

మండలాల్లో ఇదీ పరిస్థితి..

ములుగు జిల్లా వాజేడు మండలంలో మొత్తం 5,635 జాబ్‌కార్డు హోల్డర్లకు గాను 1,014 మంది పనికి వెళ్తున్నారు. పని ప్రదేశంలో ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదని కూలీలు వాపోతున్నారు. మంగపేట మండలంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. పని ప్రదేశాల్లో కొంతమేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. కూలీలే తమ వెంట వాటర్ బాటిళ్లు తీసుకుని పని ప్రదేశాలకు వెళుతున్నారు. మండలంలో మొత్తం జాబ్ కార్డులు 1,152 ఉన్నాయి. 6,824 మంది ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. పనుల వద్ద నీడ సౌకర్యం లేదు. కన్నాయిగూడెం మండలంలో మొత్తం 4,287 జాబ్ కార్డులు ఉండగా, 8,232 మంది కూలీలు ఉపాధి పొందుతున్నారు. మొగుళ్లపల్లి మండలంలో మొత్తం 10,051 జాబ్ కార్డులు ఉండగా, ప్రస్తుతం 1,351 మంది కూలీలు పనులకు హాజరయ్యారు. పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు లేవు. నీళ్లు కూలీలే తెచ్చుకుంటున్నారు. టెంటు సౌకర్యం లేదు. టేకుమట్ల మండలంలో 8,066 జాబ్‌కార్డులు ఉండగా, 5,270 మంది ఉపాధి పనులు వినియోగించుకుంటున్నారు. పని ప్రదేశాలలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్ తదితర సౌకర్యాలు మెజారిటీ గ్రామాల్లో లేవు. తాగునీరు కూలీలే వెంట తెచ్చుకుంటున్నారు. టెంట్‌లు లేకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు.

గణపురం మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. మొత్తం 11,635 జాబ్ కార్డులు ఉండగా ప్రతి రోజు సుమారుగా 1800 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. తాగునీటిని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు సొంతంగానే తీసుకెళ్తున్నారు. ఎక్కడా కూడా నీడ కోసం పరదాలు ఏర్పాటు చేయడం లేదు. మల్హర్ మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి. మండలంలో 8,441 జాబ్ కార్డులున్నాయి. ప్రస్తుతం 1,031 మంది కూలీలు పనులకు వెళ్తున్నారు. పనులు చేసే చోట కనీస సౌకర్యాలు లేవు. కూలీలు సొంతంగానే నీరు తీసుకెళ్తున్నారు. నీడ సౌకర్యం లేక కూలీలు ఎండలకు ఇబ్బందులు పడుతున్నారు. మహాముత్తారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి. మొత్తం

» మిగతా 6వ పేజీలో...

విజ్ఞానం.. వినోదం..

- » నిట్‌లో కన్నుల పండువగా స్ప్రింగ్ స్ప్రీ ప్రారంభం
- » వసంతోత్సవ సంబురంతో క్యాంపస్‌లో సందడే సందడి
- » మొదలైన వివిధ ఈవెంట్లు.. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- » మూడు రోజులపాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలు



మాట్లాడుతున్న నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుబుధి

వివరాలు 5వ పేజీలో...

కాళేశ్వరం దేవస్థానం ఈవోగా మారుతి

మహదేవపూర్, ఏప్రిల్ 5 : మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఈవోగా మారుతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచేసిన మహేశ్ రేగొండ మండలంలోని కోటంచకు బదిలీ అయ్యారు. ఇంచార్జి ఈవోగా ఉన్న మారుతి పూర్తి స్థాయి ఈవోగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, కరీంనగర్‌లోని సాయిబాబా దేవాలయం బాధ్యతలతో పాటు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ఈవోగా మారుతి పూర్తి స్థాయిలో పని చేయనున్నారు.



ఈవో మారుతి

WALK IN INTERVIEW
Wanted Post Graduates & Graduates for the Following Positions-(B.Ed. is Mandatory)

TELUGU	HINDI	ENGLISH
Primary-02 Higher-01	Primary-02	Primary-02 Higher-01
PHYSICS	**MATHS**	**SOCIAL STUDIES**
Higher-01	Primary-02 Higher-02	Primary-02 Higher-01

Non - Teaching Staff: ❖ D.T.P Operators-02
❖ Male Warden Cum Tutors-10 ❖ Female Warden Cum Tutors-05
❖ Lady P.E.Ts-02 ❖ Male P.E.Ts-02 ❖ PRO's-10
❖ Classical Dance Teachers (Female)-02 ❖ Music Teacher-01
❖ Art & Craft -01 ❖ Hand Writing Teachers-02 ❖ Mess Workers-08
Good Communication and Fluency in Spoken is Must
Remuneration not Constraint for Deserving Candidates
Note: Transportation Facility for Staff is available from KU Cross
INTERVIEW DATE: 07-04-2024 (Sunday), Time:9:30am to 4:30pm
Venue: ML Grand Hotel (President Dhaba), 3rd Floor, PNR Prime, Naim Nagar, Hanumakonda.
Contact: 7207757075, 8121287075, 8121227075
Interested Candidates Share Your Resume with Latest Passport Size Photograph to
Email: indianhighschool.hnk@gmail.com
INDIAN HIGH SCHOOL
(Affiliated to CBSE New Delhi, No: 3630407)
Nursery to X Class | English Medium |Day & Residential
Vill: Pembarthy, Mdl: Hasanparthy, Dist: Hanumakonda

జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగించాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 5: పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరే విధంగా అధికారులు పనిచేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. భూపాలపల్లిలోని కలెక్టరేట్‌లో శుక్రవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో హరిత విప్లవం, వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో బాబు జగ్జీవన్‌రామ్ విశేష కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేలా యువత పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి సునిత, డీఆర్డీవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి కలెక్టరేట్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి..

- అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు కలెక్టరేట్ : మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. శుక్రవారం ములుగులోని సంక్షేమ భవనం సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ అన్ని మతాలు, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. బాలికల విద్యకు ఆయన ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తుల రవి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ములుగులో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

జిల్లా పోలీసు కార్యాలయంలో...

ములుగులోని జిల్లా పోలీసు కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ శబరీశ్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారు వ్యవస్థ రద్దు వంటి వాటిపై జగ్జీవన్‌రామ్ పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ సతీష్, జిల్లా హెడ్‌క్వార్టర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులు జాగ్రత్తలు తీసుకోవాలి

డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య



కన్నాయిగూడెంలో చిన్నారిని పరీక్షిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

గోవిందరావుపేట, ఏప్రిల్ 5: వేసవిలో గిరిజనులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. మండలంలోని కన్నాయిగూడెం, మామిడితోట, జారుడుబండ గొత్తికోయ గూడాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌వో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉదయం పూట మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే సమీపంలోని ఆస్పత్రికి చేరుకుని వైద్యసేవలు పొందాలని సూచించారు. ఈ శిబిరాల్లో వైద్యులు అనూష, చంద్రకాంత్, సిబ్బంది జంపయ్య, సమత తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన అధికారులు

బ్యారేజీలు, పంప్‌హౌస్‌ను పరిశీలించిన జీఆర్ఎంబీ బృందం

మహదేవపూర్, ఏప్రిల్ 5: కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలు, పంప్‌హౌస్‌లను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(జీఆర్ఎంబీ) చైర్మన్ శివ్ నందన్‌కుమార్ బృందం శుక్రవారం పరిశీలించింది. మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీతోపాటు కన్నెపల్లి వద్ద నిర్మించిన లక్ష్మీ పంప్‌హౌస్, అన్నారం వద్ద నిర్మించిన సరస్వతీ బ్యారేజీలను పరిశీలించారు. హైదరాబాద్ నుంచి ఉదయం బయలుదేరిన చైర్మన్ బృందం బ్యారేజీలు, పంప్‌హౌస్‌లన్నింటిని పరిశీలించారు. మేడిగడ్డ వద్ద కుంగిన పిల్లర్లు, లక్ష్మీ పంప్‌హౌస్‌లో రిపేర్లకు గురైన మోటార్లు, సరస్వతీ బ్యారేజీ వద్ద బుంగలు పడిన ప్రాంతాన్ని జీఆర్ఎంబీ బృందం పరిశీలించింది. ప్రాజెక్టులోని అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. బ్యారేజీల నీటి నిల్వ సామర్థ్యం, పంపింగ్ కెపాసిటీతో పాటు రివర్స్ పంపింగ్‌కు అవసరమయ్యే విద్యుత్ వివరాలు చైర్మన్ శివ్ నందన్‌కుమార్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా, జీఆర్ఎంబీ బృందం శని, ఆదివారాల్లో కూడా కాళేశ్వరం ప్రాజెక్టులోని వివిధ భాగాలను పరిశీలించనుంది.



మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజిని పరిశీలిస్తున్న జీఆర్ఎంబీ చైర్మన్ శివ్ నందన్‌కుమార్, అధికారులు



దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది..

- ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయి
- రాష్ట్ర హైకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్ చంద్రకుమార్
- కేయూలో ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు


మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 5 : దేశంలో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరుగుతోందని రిటైర్డు హైకోర్టు జడ్జీ జస్టిస్ బి.చంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ కేయూలో బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని ఎస్డీఎల్‌సీఈ సమిపంలోని బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి చంద్రకుమార్‌తోపాటు కేయూ వీసీ రమేశ్ ఇతర అధికారులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేయూ ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ రాజమణి అధ్యక్షతన ఏర్పాటు జయంతిని నిర్వహించారు. ఇందులో భాగంగా 'కాంటెంపరరీ ఇష్యూష్ ఆఫ్ ఇండియన్ సొసైటీ' అనే అంశంపై జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై కీలక ప్రసంగం చేశారు. దేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత, విద్యార్థులలో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయని చెప్పారు. జీవన సౌకర్యాలకు, ప్రమాణాలకు స్థూల, దేశీయ ఉత్పత్తి, తలసరి ఆదాయ గణాంకలలో పొంతనలేదన్నారు. దేశంలో పేదరికం ఎక్కువవుతోందన్నారు. రూ.80 లక్షల కోట్లన ల్లధనం ఉందన్నరని, కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతం అవుతోందని చెప్పారు. ప్రాజెక్టు అంచనాలను పెంచి ప్రజల సొమ్మును దోచుకుకుంటున్నారని చెప్పారు.

ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ తాటికొండ రమేశ్ మాట్లాడుతూ గొప్ప మార్గదర్శి, సమతాస్ఫూర్తి బాబు జగ్జీవన్‌రాం ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంతో యువత ముందుండాలని చెప్పారు. విద్యతోనే మార్పు సాధ్యమన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి మాట్లాడుతూ గొప్ప విలువలున్న మానవతా మూర్తి జగ్జీవన్‌రాం అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన తుమ్మల రాజమణి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాంను ఆదర్శంగా తీసుకుని, యువత ఎదగాలని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశా కాంట్రాక్టు అధ్యాపకురాలు లక్ష్మీ సభకు స్వాగతం పలుకగా, పీఆర్వో వల్లాల పృథ్వీరాజ్ వందన సమర్పణ చేశారు. చరిత్రఅండ్ టూరిజం ఫ్యాకల్టీ చిలువేరు రాజ్‌కుమార్ జస్టిస్ చంద్రకుమార్‌ను సభకు పరిచయం చేశారు. కార్యక్రమంలో ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహచారి, ప్రొఫెసర్ కె.వాసుదేవారెడ్డి, దూరవిద్య కేంద్రం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొట్టే భాస్కర్, పాలమాకుల కొమురయ్య, బైరపాక ప్రశాంత్, పెండ్లి అశోక్‌బాబు, సుదయ్య, శ్రీధర్‌కుమార్ లోథ్, ప్రణయ్‌కుమార్, వెంకటేశ్, మాచర్ల ఐలేశ్, వంగాల సుధాకర్ పాల్గొన్నారు.


మూసివేసిన పాత బస్‌స్టేషన్

కొత్త బస్టాండ్ పనులు షురూ

- వరంగల్‌ల్ ఆర్టీసీ పాత భవనాల కూల్చివేత


గిర్మాజీపేట, ఏప్రిల్ 5 : నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సేవలు అందించిన వరంగల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ ఇక కనుమరుగు కానుంది. మొండిగోడలు, పరిశుభ్రంలేని టాయిలెట్లు, ప్రయాణికులకు భద్రతలేని శిథిలావస్థకు చేరుకున్న బస్‌స్టేషన్ స్థానంలో అధునాతన మల్టీలెవెల్ బస్‌స్టేషన్ నిర్మాణానికి పనులు శుక్రవారం నుంచి పనులు మొదలయ్యాయి. రైల్వేస్టేషన్‌కు ఎదురుగా నాటి ప్రధాని దివంగత పీవీ నరసింహారావు 1986 డిజెంబరు 21న అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టిరామారావు ప్రారంభించారు. సిటీ, జిల్లా బస్‌స్టేషన్‌లతో కూడిన ఈ బస్‌స్టేషన్ నుంచి నిత్యం 600 ఆర్టీసీ బస్సుల్లో సుమారు 50వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా గత ప్రభు త్వం రూ.75కోట్ల 'కుడా' నిధులతో నూతన బస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. గత జూన్ 17న అప్పటి మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మం త్రి కేటీఆర్ శిలాఫలకం వేయగా, ఎన్నికల షెడ్యూల్ విడుదలకు కొద్దిగంటల ముందు అప్పటి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అక్టోబరు 9న పనులు ప్రారంభించారు. తర్వాత ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడం, ఈ ఏడాది జరిగిన సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో బస్‌స్టేషన్ నిర్మా ణం పనులు మొదలు కాలేదు. తాజాగా దేవాదాయ, అటవీ, పర్యావరణశాఖల మంత్రి కొండా సురేఖ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని చెప్పడంతో 'కుడా' అధికారులు పనులు తిరిగి ప్రారంభించారు. ఏడు అంతస్థుల్లో అధునాతన బస్‌స్టేషన్‌లో 32 బస్ ప్లాట్‌ఫారాలు, మల్టీప్లెక్స్, రెస్టారెంటు,కమర్షియల్ కాంప్లెక్‌లు నిర్మించనున్నారు.

రాకపోకల నిలిపివేత..

కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం శుక్రవారం అధికారులు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా బస్టాండ్ మీదుగా వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఎస్ఎన్ఎం క్లబ్‌కు ఎదురుగా రైల్వే ప్రహరీకి ఆనుకుని తాత్కాలిక బస్‌స్టేషన్ నుంచి ప్రస్తుతం బస్‌ల రాకపోకలు యథాతథంగా సాగనున్నాయి. శుక్రవారం పాత బస్‌స్టేషన్‌ను పూర్తిగా మూసివేశారు. లోనికి ఎవరూ వెళ్లకుండా పెద్దతాళ్లు కట్టారు. ఖాళీ చేసిన గదుల నుంచి ఇనుప సామగ్రి, డోర్లు, కిటికిలు, పైపుల తొలగింపును ముమ్మరం చేశారు. ఎక్స్‌కవేటర్‌తో ట్యాక్సీ స్టాండ్ ప్రాంతంలో గోతులు తీస్తున్నారు.


మూసివేసిన బస్‌స్టేషన్ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లు

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

నేడే బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.15,6.15,9.25
ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 1.15pm
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm
గలేరియా - పంజాగుట్ట 2.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm
సినిమాస్ - చందానగర్ 2.00pm
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00am
ఎస్2 ఎంఎం ఎ/సి - వరంగల్
KPS 70ఎంఎం ఎ/సి - ఖమ్మం
తిరుమల 70ఎంఎం ఎ/సి - కరీంనగర్
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
గీతా ఎ/సి - నిజామాబాద్
వేణు ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ ఎ/సి - ఆర్మూరు
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీకృష్ణ ఎ/సి - మహబూబ్‌నగర్
జెమిని ఎ/సి - మంచిర్యాల
సినిమాస్ ఎ/సి - గద్వాల్
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి
ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
శ్రీరామ 70ఎంఎం - జగిత్యాల
అలంకార్ ఎ/సి - సూర్యాపేట్
విష్ణురాం సినిమాస్ - కోదాడ
SBK FILMS - 9849761038/9652052424

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల
మలయాళంలో 200 కోట్లు సాధించిన



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



ప్రతిజ్ఞ చేపిస్తున్న ప్రొఫెసర్లు

సాంకేతిక వైద్యవిద్య వైపుగా పరుగు పెట్టాలి

- ప్రముఖ కార్డియాలజిస్ట్ కస్తూరి శ్రీధర్
- కేఎంసీలో ఘనంగా పట్టాల ప్రధానోత్సవం

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 5 : కాకతీయ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థులు ప్రస్తుతం మన దేశంలోనే కాకుండా, విదేశాల్లోనూ ఉన్నత వైద్యులుగా రాణిస్తున్నారని కేఎంసీ పూర్వవిద్యార్థి, ప్రముఖ కార్డియాలజిస్ట్ కస్తూరి శ్రీధర్ తెలిపారు. అలాగే సాం కేతిక వైద్యవిద్య వైపుగా పరుగులు పెట్టాలని సూచించారు. శుక్రవారం కేఎంసీ కళాశాల మైదాన ప్రాంగణంలో వైద్యవిద్యను పూర్తి చేసిన విద్యార్థుల పట్టాల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వైద్య వృత్తిలో మానవత్వాన్ని విస్మరించవద్దని కోరారు. కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రొఫెసర్లు డాక్టర్ కవిత, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. కాగా, పట్టాల ప్రధానోత్సవ కార్యక్రమంలో కళాశాల మైదానంలో కోలాహలం నెలకొంది. విద్యార్థుల తల్లిదండ్రులు, బంధుమిత్రులు వేడుకల్లో పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో వైద్యవిద్యను పూర్తి చేసుకుని పట్టాలు అందుకున్న నేపథ్యంలో విద్యార్థులు వారి బంధువులతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.



కుటుంబసభ్యులతో పట్టా అందుకున్న ఆనందాన్ని పంచుకుంటున్న వైద్య విద్యార్థి

గైనిక్‌లో పీజీ చేస్తా

- డాక్టర్ సాయిశ్రీభవ్య

తల్లిదండ్రులు, సోదరుడి సహకారంతో ఎంబీబీఎస్ పూర్తి చేశా. ఎమ్మెస్ గైనిక్ పూర్తి చేయాలని ఉంది. వైద్యవృత్తిలో పేదలకు సేవ అందించాలని ఉంది. తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేరుస్తా. పట్టా పొందడం ఆనందంగా ఉంది. అమ్మానాన్న కళ్లల్లో ఆనందం నాకు కనిపించింది.



మేళా ఈవెంట్‌లో ఆటలు ఆడుతున్న విద్యార్థులు



కరోకే ఈవెంట్‌లో పాటలు పాడుతున్న విద్యార్థులు



కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విజ్ఞానం.. వినోదం..

నిట్‌లో కన్నుల పండువగా స్ప్రింగ్ స్ప్రీ ప్రారంభం

- వసంతోత్సవ సంబురంతో సందడిగా క్యాంపస్
- మొదలైన వివిధ ఈవెంట్లు.. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- మూడు రోజులపాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న చౌరస్తా, హరిచరణ్ బ్యాండ్

హనుమకొండ (ఆంధ్రజ్యోతి)/ వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 : విజ్ఞానం, వినోదం కలగలిసిన స్ప్రింగ్ స్ప్రీ-2024 (వసంతోత్సవం) వేడుకలతో కాజీపేటలోని నిట్‌లో కోలాహలం నెలకొంది. శుక్రవారం ప్రారంభమైన ఈ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి తరలొచ్చిన విద్యార్థులతో క్యాంపస్ సందడిగా మారింది. ప్రతి ఏటా ఏప్రిల్ 5, 6, 7 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో వరంగల్ నిట్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 40 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 10 వేలమంది విద్యార్థులు పాల్గొంటున్నారు. విద్యార్థులకు ప్రతిభకు సానబట్టడంతో పాటు వారిలో దాగిఉన్న శక్తి సామర్థ్యాలు, సృజనాత్మకతను తట్టిలేపే 50కిపైగా ఈవెంట్లను ఇక్కడ నిర్వహిస్తున్నారు. గతంలో కన్నా ఈసారి సరికొత్తవి ప్రవేశపెట్టారు. విజ్ఞానం, వినోదం కలగలిసిన ఈ ఈవెంట్లలో పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. స్ప్రింగ్ స్ప్రీ మొదటి రోజు శుక్రవారం సాయంత్రం 3 గంటల నుంచే ఈవెంట్లు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 17 ఈవెంట్లను నిర్వహించారు. ఉదయం నుంచే విద్యార్థులు నిట్‌కు చేరుకున్నారు. మధ్యాహ్నం వరకే అయిదువేల మందికిపైగా విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. శని, ఆదివారాల్లో కూడా రెండురోజులు రిజిస్ట్రేషన్లు జరిగి మూడు రోజుల్లో మొత్తంగా పదివేల మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు స్ప్రింగ్ స్ప్రీ నిర్వాహకులు తెలిపారు. రాత్రి నిట్ స్టేడియంలో నిర్వహించిన కొరియోనైట్ పాప్‌షో విద్యార్థులను ఉర్రూతలూగించింది. మ్యూజిక్ అనుగుణంగా విద్యార్థులు చిందులేశారు. చౌరస్తా, హరిచరణ్ బ్యాండ్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

అంబరాన్నంటిన సాంస్కృతిక సంబరం

నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం మొదటిరోజే టెక్నోక్రాట్స్ అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నిత్యం సాంకేతిక రంగంతో కుస్తీ పడుతున్న భావి భారత ఇంజనీర్లు వారిలోని సృజనాత్మక సాంస్కృతికతను బహిష్కృతం చేస్తున్నారు. సాంస్కృతికానికి సాంకేతికతను అద్దుతూ ఉత్సాహవంతమైన ఈవెంట్లను ప్రదర్శించారు. కాగా, నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ-2024ను నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి అట్టహాసంగా ప్రారంభించారు. ఆరంభషో అదిరింది.

ఆకట్టుకున్న ఈవెంట్లు..

- నిట్‌లోని ఏక్ భారత్ శ్రేష్ఠక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్యం ఆహూతలను అలరించింది. ప్రముఖ కూచిపూడి నర్తకి తాడూరి రేణుక తన శిష్య బృందంతో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు.
- యూత్ రెడ్‌క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మేళాలో వివిధ రకాలైన క్రీడలు నిర్వహిస్తారు. ఆసక్తిగల వారు మేళాలో నిర్వహించే అన్ని రకాల క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి. వారి ప్రతిభ ఆధారంగా వారికి పాయింట్లు ఇస్తారు. అలాగే స్ప్రింగ్ స్ప్రీ కార్యక్రమంలో భాగంగా నిట్ యానిమీ అండ్ కామిక్ క్లబ్ ఆధ్వర్యంలో యానిమీ షోలు ప్రదర్శించారు.
- ఆరోహన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నుక్కడ్ నాటక్ అనే ప్రత్యేక నృత్య ప్రదర్శన ఆలోచింపజేసింది. సమాజంలో జరుగుతున్న వివిధ రకాల రుగ్మతల పట్ల సమాజం స్పందించాల్సిన తీరును కళ్లకు కట్టినట్లు ప్రదర్శించిన విద్యార్థులు ఆహూతుల ప్రసంశలు అందుకున్నారు.
- అన్ సాల్వ్‌డ్ పేరుతో నిట్‌లోని లిటరసీ అండ్ డిబేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆట గమ్మత్తుగా ఉండటంతోపాటు థ్రిల్లర్ సినిమాను తలపించింది. అనేక రకాల ప్రశ్నల నుంచి ఆరుగురు అనుమానితుల నుంచి అంశం. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హంతకులను గుర్తించడం ఈ ఆటలో ప్రధాన అంశం.
- ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ అఫైర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్ వరంగల్ గాట్ టాలెంటెడ్ కార్యక్రమం అద్భుతంగా సాగింది. సుమారు 100 మంది విద్యార్థులు ఈ షోలో పాల్గొని వారి కళలను ప్రదర్శించి వీక్షకుల ప్రశంసలు పొందారు. అలాగే మ్యూజిక్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గానలహరి కరోకే టెక్నోక్రాట్‌లకు కిర్రాక్ లేపింది. ఆసక్తి ఉన్న వారు తమ గాత్రాన్ని పరిచయం చేసుకుని శ్రోతలను మెప్పించాల్సి ఉంటుంది.
- ఆరోహన్ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సంబరంలో డ్రామా కాంపిటేషన్‌తో పాటు డ్రామా యాక్షన్ సన్నివేశాలను ఆవిష్కరించారు. వేషాలు, వేషధారణలు లేకుండా విద్యార్థులు వివిధ రకాల పాత్రలను పండించారు. విషాదాలు, విచిత్రాలు, హాస్యాలు, హాహాకారాలు ఇలా అనేక రకాలైన పాత్రలను విద్యార్థులు అవలీలగా పోషించారు.
- ఫిల్మ్ అండ్ మ్యూజిక్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాఫిక్ డిజైన్‌పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఛాయ్ బిస్కెట్ సినిమా ఎడిటర్ డ్రాంప్ కిరణ్ పాల్గొని విద్యార్థులకు మెళకువలు నేర్పించారు. అనంతరం ఫిల్మ్ క్విజ్ నిర్వహించారు.
- డ్యాన్స్ అండ్ డ్రమెటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన రీలరీల్ రెవ్లట్‌లో ఆన్‌లైన్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ఆసక్తి గల విద్యార్థులు పాల్గొని వారు చేసిన రీల్స్‌ను ఆన్‌లైన్‌లోనే ప్రదర్శించారు.
- ఫుడ్ హంట్ ఆహుతుల నోరూరించింది. నిట్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వారి ప్రాంతాలకు చెందిన శాఖాహార, మాంసాహార ప్రత్యేక పదార్థాలను ప్రదర్శించారు.



సంస్కృతి, సాంకేతికత సమ్మిళితంతో సరికొత్త ఆవిష్కరణలు

వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాదర్ సుబుధి

సంస్కృతి, సాంకేతికత సమ్మేళితంతోనే సరికొత్త సృజన ఆవిష్కృతమవుతుందని వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాదర్ సుబుధి అన్నారు. శుక్రవారం స్ప్రింగ్ స్ప్రీ వేడుకలను నిట్ ఆడిటోరియంలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన సంస్కృతి, సాంకేతికత ఈ రెండు వేర్వేరు అయినా వీటి మధ్య అంతఃసూత్రం ఉందన్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు మానసికోల్లాసానికి, తమలోని సృజనకు పదునుపెట్టడానికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో తరుచూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, స్టూడెంట్ ఆక్టివిటీ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ, నిట్ కల్చలర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బి.సంతోష్ బెన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.



దుమ్మురేపిన ప్రోషో..

వసంతోత్సవంలో మొదటి రోజు ప్రోషో దుమ్మురేపింది. ప్రముఖ గాయకుడు హరిచరణ్ బ్యాండ్ షోతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. హరిచరణ్ పాటలు పాడుతున్నంత సేపు స్టేడియం మొత్తం కోలాహలంగా మారింది. అనంతరం మరో ప్రముఖ సింగర్ శిరిష తన గానంతో భావి భారత ఇంజనీర్లను సంభ్రమాశ్చర్యాల్లో ముంచి తేల్చారు. చౌరస్తా బ్యాండ్ షోతో టెక్నోక్రాట్స్ ఉర్రూతలూగారు. ఇద్దరు గాయకులు పాటలు పాడుతున్నంత సేపు స్టేడియంలో పూనకాలు లోడయ్యాయి. చరణ్, శిరీష వారి తాజా హిట్లలోని కొన్ని పాటలను పాడి వసంతోత్సవంలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆద్యంతం నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ - జ్యోష్నారాణి సుబుద్ధి దంపతులు పాలుపంచుకున్నారు.

స్ప్రింగ్ స్ప్రీలో నేటి కార్యక్రమాలు ఇవే..


రెండోరోజైన శనివారం.. సోలో ఐడల్, డైరెక్టర్స్ కట్, ఫిల్మ్ క్విజ్, హంగ్ గేమ్స్, ఫొటో పజిల్‌తో పాటు నకాష్ అజీజ్, లాహోర్ ద బ్లాక్ స్మిత్ బృందం ప్రోషోలు జరగనున్నాయి.

శ్రీహరిని కలిసిన కార్పొరేటర్లు

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 5 : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కావ్యను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలువురు కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందచేశారు. కావ్యకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికరెడ్డి, సిరంగి సునీల్‌కుమార్, జక్కుల రజిత వెంకటేశ్వర్లు, జన్ను శిభిరాణి అనిల్, ఈదురు అరుణ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ ఫలితాల విడుదల

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 5 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సులమొదటి, మూడు, ఐదో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం వీసీ రమేశ్, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి శ్రీరామోజు నరసింహచారి, ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్ వల్లూరి రామచంద్రం, అదనపు పరీక్షల నియంత్రణాధికారి తిరుమలాదేవి విడుదల చేశారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఏ వొకేషనల్ తదితర కోర్సుల ఫలితాలను వెల్లడించారు. మొదటి సెమిస్టర్‌లో 24.41 శాతం ఉత్తీర్ణత సాధించగా, మూడో సెమిస్టర్‌లో 30 శాతం, ఐదో సెమిస్టర్‌లో 44.45 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారులు వెల్లడించారు. ఫలితాల కోసం వర్సిటీ వెబ్‌సైట్ https://kakatiya.a c.in/లో సంప్రదించాలని కోరారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో కేయూ అదనపు పరీక్షల నియంత్రణాధికారి చాడ రాధికారెడ్డి, క్యాంపు ఆఫీసర్ ఆసీం ఇక్బాల్, నాయకపు సమ్మయ్య పాల్గొన్నారు.







ఆంధ్రజ్యోతి

న్యూస్ నెట్‌వర్క్

విలేకరులు కావలెను

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో ఈ కింది సెంటర్ల నుంచి వార్తలు సేకరించేందుకు ఉత్సాహవంతులైన అభ్యర్థులు కావలెను. అభ్యర్థులు స్థానిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహన, విషయాన్ని చక్కని తెలుగులో రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి. సొంత కంప్యూటర్ కలిగి, తెలుగులో కంపోజ్ చేయగలిగే వారికి ప్రాధాన్యం వుంటుంది. ఆసక్తి ఉన్నవారు రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు హాజరు కావలసి ఉంటుంది.

కనీస విద్యార్హత : డిగ్రీ

కావలసిన సెంటర్లు

హనుమకొండ జిల్లా :
సుబేదారి, ములుగురోడ్డు, వేలేరు మండలం, నడికూడ మండలం, కమలాపూర్ మండలం, పరకాల రూరల్

వరంగల్ జిల్లా :
వరంగల్ టౌన్, కాశిబుగ్గ

ములుగు జిల్లా :
ములుగు టౌన్, ములుగు రూరల్, ములుగు వ్యవసాయం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా :
భూపాలపల్లి రూరల్, భూపాలపల్లి వ్యవసాయం, గోరికొత్తపల్లి, పలిమెల మండలం

జనగామ జిల్లా :
జనగామ టౌన్, జనగామ రూరల్, జనగామ కలెక్టరేట్

పరీక్ష, ఇంటర్వ్యూ తేదీ	: 06-04-2024 (శనివారం)
సమయం	: ఉదయం 10.00 గంటల నుంచి..
స్థలం	: ఆదర్శ లా కాలేజీ, ప్రెస్‌క్లబ్ పక్కన, హనుమకొండ కొత్త బస్‌స్టేషన్ దగ్గర..

సంప్రదించాల్సిన నెంబర్ : 9912381592

కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు


విగ్రహాల ప్రతిష్ఠాపనలో గాయత్రీమాత పీఠాధిపతి లలితా గాయత్రీమాత

చిట్యాల, ఏప్రిల్ 5: మండలంలోని జూకల్లులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా జరిగాయి. ఉదయం దేవతా హోమాలు, యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. కుంభ, దర్శనములు, అభిషేకాలు, ఆవాహిత దేవతా హోమాలు, మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణతో మూడు రోజుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం గాయత్రిమాత పీఠాధిపతి లలితా గాయత్రి మాత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, హన్ మాన్ సేవా సమితి వ్యవస్థాపకులు సాయిరెడ్డి స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, కమిటీ సభ్యులు దేవేందర్‌రెడ్డి, సత్యం, మధు, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీల పరిధిలో చలివేంద్రాలు ప్రారంభం

కాటారం, ఏప్రిల్ 5: మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో చలివేంద్రాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కాటారం, గంగారం, కొత్తపల్లి, ధన్వాడ, మేడిపల్లి, దామెరకుంట, చింతకాని, జాదరావుపేట, రేగులగూడెం, విలాసాగర్, అంకుసాపూర్, ఒడిపిలవంచ తదితర జీపీల పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలతో వివిధ పనుల నిమిత్తం తిరిగే ప్రజలు, ప్రయాణీలకు దాహం తీర్చడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రజలెవరూ వడదెబ్బకు గురికాకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ప్రయాణీకులు, ప్రజలతో రద్దీగా ఉండే కూడళ్లు గల గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. దీంతో కార్యదర్శులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి జీపీ సిబ్బందితో తాగునీరందించే కార్యక్రమాలు చేపడుతున్నారు.

ములుగు బస్టాండ్ ఆవరణలో..

ములుగు కలెక్టరేట్ : వేసవి కాలం ప్రారంభమైనందున జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు తాగునీటిని అందించేందుకు ములుగులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గండ్రకోట సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండ్రకోట సుధీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింత రాజు, గణేష్, కార్తీక్, రాజేష్, రాజు, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం : ఎస్పీ


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

కృష్ణకాలనీ(భూపాలపల్లి), ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయనఆశయ సాధనకు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు. వివక్ష లేని సమాజం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఎ. సంపత్‌రావు, సీఐ నరేష్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వడ్ల కాంటాలకు రెడీ

- సేకరణ లక్ష్యం 1.44 మెట్రిక్ టన్నులు
- 144 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం
- 16 లక్షల గోనెసంచులు సిద్ధం


ములుగు మండలం నిమ్మనగర్‌లో కాంటాలకు సిద్ధంగా ఉన్న ధాన్యం

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 5 : వడ్ల కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ములుగు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి యాసంగిలో రైతులు పండించిన చివరి గింజ వరకు సేకరించేందుకు సన్నాహాలు చేస్తోంది. గన్నీ సంచులను సిద్ధంగా ఉంచుకోగా ఆయా మండలాల్లో కాంటాలు మొదలయ్యాయి.

మూడు శాఖలతో వడ్ల సేకరణ

ప్రతిసారి లాగే ఇప్పుడు కూడా ఐకేపీ, జీసీసీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. మొత్తం 144 కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా జీసీసీ ఆధ్వర్యంలో 13, ఐకేపీ 28, పీఏపీఎస్ ద్వారా 103 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పోల్చుకుంటే ములుగు జిల్లాలో వరికోతలు ఆలస్యంగా ప్రారంభం కాగా, తొలుత మంగపేట, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లో కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ ఇలా త్రిపాఠి లాంఛనంగా కేంద్రాలను ప్రారంభించగా కోతలు జరుగుతున్న తీరునుబట్టి ఆయా మండలాల్లో రైతులకు అందుబాటులో కేంద్రాలను తెరుస్తున్నారు.

46వేల ఎకరాల్లో వరిసాగు

గత ఏడాది యాసంగిలో 140 కేంద్రాలను ఏర్పాటు చేసి 68వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ఈసారి సుమారు 46వేల ఎకరాల్లో వరి సాగయ్యింది. మొత్తంగా 1.44 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు ఉత్పత్తి అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నారు. ప్రతీసారి వేధిస్తున్న గోనెసంచుల సమస్యకు చెక్ పెడుతూ ముందస్తుగా 16 లక్షల సంచులను సిద్ధం చేసుకున్నారు. ఈసారి మొత్తం ధాన్యాన్ని స్థానిక మిల్లులకే తరలించాలని నిర్ణయించారు. జిల్లాలో మొత్తం 25 రైస్ మిల్లులు(బాయిల్డ్-5, రారైస్-21) ఉండగా ఒప్పందం చేసుకున్నారు.

తేమ 17 శాతానికి మించొద్దు..

ధాన్యం సేకరణలో అధికారులు కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. తేమ శాతం 17 శాతానికి మించి ఉండొద్దని స్పష్టం చేస్తున్నారు. వరి కోతలంతా యంత్రాల సాయంతో జరుగుతుండగా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తుండటంతో తేమ ఎక్కువగా ఉంటోంది. ధాన్యాన్ని ఆరబెట్టి నిర్దేశిత తేమ శాతం వచ్చిన తర్వాతనే కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు. తేమ పరిశీలన, తూనిక యంత్రాలను సిద్ధం చేశారు. గ్రేడ్-ఏ ధాన్యం క్వింటాకు రూ.2203, గ్రేడ్-బీ రూ.2183 మద్దతు ధరగా నిర్ణయించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా రైతుల సౌకర్యార్థం అన్ని కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కుర్చీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రాంపతి, జిల్లా సివిల్ సప్లై అధికారి

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. కనీస మద్దతు ధరతో సేకరించి సకాలంలో డబ్బులను చెల్లించడం జరుగుతుంది. ప్రయివేటు వ్యాపారులెవ్వరూ కాంటాలు పెట్టొద్దని సూచిస్తున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సదుపాయాలు కల్పిస్తున్నాం.

వాహనాల తనిఖీ

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 5 : మండలంలోని సూరవీడు గ్రామ శివారులో పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. సీఐ బండారి కుమార్ మండల కేంద్రానికి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అనుమానితుల నుంచి పూర్తి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 5: రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని గీతకార్మికుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని వేడుకున్నారు. అలాగే గౌడలు ఎల్లమ్మ తల్లి దీవెనలతో చల్లగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర కుమారస్వామి, నర్సయ్య, వెంకటస్వామి, అశోక్, శంకర్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'కవి సాయంత్రం' రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా మైనర్‌బాబు



కాటారం, ఏప్రిల్ 5 : ప్రముఖ సాహిత్య, స్వచ్ఛంద సేవా సంస్థ జనజాగృతి కళాసమితిలో అంతర్భాగమైన సోషల్ మీడియా గ్రూప్ కవి సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన కవి, వాగ్గేయకారుడు నిడిగొండ మైనర్‌బాబు(మణి) నియమితులయ్యారు. ఈ మేరకు జనజాగృతి సంస్థ వ్యవస్థాపకులు ముక్కెర సంపత్‌కుమార్ శుక్రవారం మైనర్‌బాబుకు నియామక పత్రం అందించారు. తెలుగు భాషా వికాసం, ఔత్సాహికులలో సాహిత్యాన్ని మరింత పెంపొందించడానికి కవి సాయంత్రం సమూహం ద్వారా కృషి చేస్తానని మైనర్‌బాబు తెలిపారు. మైనర్‌బాబు నియామకంపై చెన్నకేశవ సారస్వత సమితి సభ్యులు, పలువురు కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా

- జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : ఎప్పటికైనా ప్రజాక్షేత్రంలోనే బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు(లక్ష్మణ్ బాబు) అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంత మంది వ్యక్తులు పాత వీడియోలను బయటకు తీసి ఏదో పార్టీ మారుతున్నారని ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. కడియం శ్రీహరితో ఉన్న పాత వీడియోలను కొంత మంది కావాలని ట్రోల్ చేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని, గతం కంటే ఇంకా కష్టపడి పనిచేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇచ్చిన హామీ ధాన్యం బోనస్ రూ.500 అమలు చేయాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎర్రచందనం చెట్లు నరికిన విద్యుత్ సిబ్బంది

- పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు


నరికేసిన చెట్లను చూపిస్తున్న బాధితురాలు

టేకుమట్ల, ఏప్రిల్ 5: మండలంలోని బూర్నపల్లిలో ఎర్రచందనం చెట్లను విద్యుత్ సిబ్బంది నరికివేయగా, బాధితురాలు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు సమ్మెట కనుకలక్ష్మి తెలిపిన ప్రకారం.. గ్రామంలోని సర్వేనెంబరు 104లో తనకున్న ఎకరం భూమిలో 2016లో ఎర్రచందనం మొక్కలు నాటినట్లు తెలిపారు. 8ఏళ్లుగా అనేక కష్టాలు పడుతూ ఎర్రచందనం చెట్లను కాపాడుకుంటుండగా ఇటీవల విద్యుత్ సిబ్బంది విద్యుత్‌తీగలకు తాకేలా ఉన్నాయని సుమారు 30కి పైగా చెట్లను నరికివేసినట్లు చెప్పారు. పలుమార్లు విద్యుత్ తీగలకు తాకకుండా ముందుగానే కూలీల సహాయంతో నరికించే వాళ్లమని, ఈసారి విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎర్రచందనం చెట్లను నరికివేసినట్లు ఆమె ఆరోపించారు. వాటి విలువ సుమారు రూ.33 లక్షలకు పైగా ఉంటుందన్నారు. ఈ విషయమై విద్యుత్ సిబ్బందిని అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె తెలిపారు. ఎర్రచందనం చెట్లను నరికివేసిన విద్యుత్ సిబ్బందిని వెంటనే అరెస్టు చేసి తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.


తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అశోక్

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 5: తుక్కుగూడలో ఈ నెల 6న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే జనజాతర సభను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచే జంగ్ సైరన్ మోగించాలని, పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయంతో కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ వేదికగా జనజాతర సభ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సభకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, బానోత్ రవిచందర్, వంగ రవియాదవ్, ఎమ్డీ.చాంద్‌పాషా, నల్లెల భరత్, పల్లె జయపాల్‌రెడ్డి, కుమార్, అశోక్, కోటి తదితరులు పాల్గొన్నారు.

సభకు భారీగా తరలాలి

భూపాలపల్లిటౌన్ : తుక్కుగూడ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కౌన్సిల్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శనివారం సాయంత్రం భారీ బహిరంగ సభ ఉందని తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధినేత రాహుల్‌గాంధీ వస్తున్నారని చెప్పారు. ఈ సభకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.



WANTED
★ Needed Female Staff Nurse (B.Sc Nursing / GNM) Part Time / Full Time. Cont : AMSA Clinic, Near NIT 100 Ft. Darga Road, Kazipet. Cont : 9848126146, 8297263952
AJW-188013

WANTED
★ HNK, లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolers & ఫర్నీచర్ షాపులో పని చేయడానికి సేల్స్ గర్ల్స్ & బాయ్స్, సూపర్‌వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రః 9347881523, 0870-2454889
AJW-159746

WANTED HOSPITAL STAFF
★ మెడికల్ షాప్ Boys / ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్రః GUARDIAN HOSPITAL ములుగు 'X' రోడ్, WGL. 12 to 2 pm.
AJW-0388

WANTED
★ SHADOWFAX TECHNOLOGIES PVT LTD, కొరియర్ సంస్థలో పని చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయ వేతనం ఇవ్వబడును. సంప్రః 9542212513, 9550555491
AJW-3082

WANTED TEACHERS
★ To work in a reputed school in HNK, Pre-Primary, Pri High School All Subjects, Substitute Teachers, Incharge, Clerks, DTP, PET, Ayahs, Drivers (Licence), English Fluency is must for Teachers Residential Fecility is also available for Bachelor Teachers. AVANTHI HIGH SCHOOL, Near Zoo Park, Hunter Road, HNK. Cell : 9666024, 9666025025.
AJW-27505

WANTED
★ SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com
AJB-182035

ప్లాట్ అమ్మకానికి కలదు
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, దేవన్నపేట శివారులో గల శుభనందిని Phase-II లో Layout Plot అమ్మకానికి కలదు. (రింగ్‌రోడ్ దగ్గరలో). సంప్రః 9989418457, 7993085181
AJW-27513

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27506

HOUSE FOR SALE
★ ఐర్న్ గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27508

HOUSE FOR SALE
★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ బ్రిడ్జి గుడి పక్కన దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27507

TO-LET
★ Newly Constructed Building for Rent Suitable for College / Hostel / School / Office / Hospital etc., Slab area 3570 Sfts. *5=17850 Sft. Total land area 565 Yards. Stilt + 4 Floors - PT Slabs, beside Laxmi Narsihma Hospital Lane, Rajajinagar, Naimnagar, Hanamkonda. Cell : 8143655496
AJW-16954

TO - LET
★ At Warangal Industrial Estate Shed No. E3 Near to Main Road, Corner Shed or Shutters for Rent. Contact : 9948288699
AJH-163968

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013, 8978510273
వరంగల్ 9985406150, 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

హామీలతో మోసగించిన కాంగ్రెస్


భూపాలపల్లిలోని బీజేపీ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న నేతలు


ములుగులో రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తిరెడ్డి

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 5 : పలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం మంజూర్‌నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ రూ.2లక్షల రైతు రుణమాఫీ, ఎకరానికి రూ.15వేల రైతు భరోసా ఇస్తామని దొంగమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ధరణిపై ప్రభుత్వం ఇప్పటికి స్పష్టమైన విధానం ప్రకటించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయడంతో పాటు రైతుబంధు చెల్లించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, రాష్ట్ర నేతలు కన్నం యుగేందర్, బట్టు రవి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

- బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్

ములుగు : ఎన్నికల సమయంలో రైతులకు అనేక వాగ్దానాలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారిని మోసం చేసిందని, హామీల అమలును పట్టించుకోవడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. శుక్రవారం ములుగులోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు పడుతున్న గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. ఎన్నికల హామీల అమలులో ఆ పార్టీ వైఫల్యం చెందిందన్నారు. రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరికి రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12వేలు, అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ఇన్‌చార్జి పోలెపల్లి నరోత్తంరెడ్డి, అజ్మీరా కృష్ణవేణినాయక్, రాయంచు నాగరాజు, జినుకల కృష్ణాకర్, యాదగిరిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్‌కు బీజేపీ నాయకులు నివాళులర్పించారు. జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండలానికి చెందిన కడియాల నరేంద్రబాబు తదితరులు బీజేపీలో చేరగా సీతారాంనాయక్ వారికి కండువా కప్పి ఆహ్వానం పలికారు.

ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 5: మండలంలోని మొర్రవానిగూడెం గ్రామ శివారులో ఓవర్ లోడుతో వెళ్తున్న మూడు ఇసుక లారీలను స్థానిక పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. వాహన తనిఖీలు చేపట్టగా పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను వేబ్రిడ్జి వద్ద గుర్తించి డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ బండారి కుమార్ తెలిపారు.

ట్రాలీ వాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు

కృష్ణకాలనీ(భూపాలపల్లి), ఏప్రిల్ 5: భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూర్‌నగర్‌లోని మైసమ్మ గుడి సమీపంలో రెండు ట్రాలీ వాహనాలు శుక్రవారం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. మంజూర్‌నగర్ నుంచి భూపాలపల్లి వైపుకు వస్తున్న ఓ ట్రాలీ వాహనం మైసమ్మ గుడి సమీపంలో యూటర్న్ తీసుకుంటుండగా భూపాలపల్లి వైపు నుంచి మంజూర్‌నగర్‌కు వెళ్తున్న మరో ట్రాలీ వాహనం ఢీకొన్నాయి. దీంతో ఓ ట్రాలీ వాహనం బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు కాగా, 108లో వంద పడకల ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సీఐ నరేష్‌కుమార్, ఎస్సై పవన్‌లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

'దళితబంధు సాధన పోరాటానికి మద్దతు ఇవ్వండి'

ములుగు, ఏప్రిల్ 5 : దళితబంధు సాధన కోసం చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరుతూ దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిలమహేష్, నాయకుల బృందం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ జిల్లా పర్యటన వెళ్లిన కేటీఆర్‌ను కలిసిన సాధన సమితి నాయకులు పరిస్థితిని వివరించారు. గ్రౌండింగ్ పూర్తయినప్పటికీ లబ్ధిదారుల ఖాతాలలో డబ్బుల జమ విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదనడంతో బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మల్హర్, ఏప్రిల్ 5: మండలంలోని నాచారం గ్రామంలో సాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం ఎన్ఐఆర్డీ ప్రొఫెసర్ డాక్టర్ ముత్యాలు పరిశీలించారు. క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టులో భాగంగా గ్రామంలో సాగుతున్న చెరువు పూడికతీత పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని, అలాగే చేసిన పనులకు డబ్బులు సకాలంలో ఇవ్వాలన్నారు. అలాగే క్లస్టర్ ఫెసిలిటేషన్ ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సీఆర్డీ కోఆర్డినేటర్ రఘు, జిల్లా కోఆర్డినేటర్స్ నితిన్, నాగేంద్ర, ఏపీవో హరీష్, టీఏలు రమేష్, శేఖర్, సీసీ వెంకట్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఎఫ్ఏ దేవేందర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

కాటారం, ఏప్రిల్ 5 : మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని పలువురు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ముస్లింలందరికీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముస్లింలకు ఇఫ్తార్ విందు సందర్భంగా ఈద్ ముబారక్ తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసాన్ని చెప్పుకోవచ్చని శ్రీనుబాబు ఉద్ఘాటించారు. కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, ఎంపీటీసీలు రవీందర్‌రావు, మహేశ్వరి, నాయకులు విలాస్‌రావు, చీమల సందీప్, నవీన్‌రావు, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, అశోక్, ముస్లిం పెద్దలు, మసీద్ కమిటీ ప్రతినిధులు అమీర్, చోటెమియా, దాదామియా, ఫిరోజ్‌ఖాన్, సలీం, నిజాం, సలావొద్దీన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


రాజయ్య మృతదేహం

చిట్యాల, ఏప్రిల్ 5: మండలంలోని చల్లగరిగలో రహదారి పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జూకల్లు గ్రామానికి చెందిన కుర్మిళ్ల రాజయ్య(56) ఎక్సెల్ వాహనంపై చల్లగరిగలోని మద్యం షాపుకు వెళ్లి ఇంటికి వస్తున్నాడు. అలాగే ద్విచక్ర వాహనంపై అదే గ్రామానికి చెందిన కురిమిళ్ల శంకర్ కూడా వస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ శివారులోని చర్చి సమీపంలో రహదారి పక్కన నిలిచి వున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో రాజయ్య తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అలాగే కురిమిళ్ల శంకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

భిక్షంరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు : సీపీఎం



సంతాప సభలో మాట్లాడుతున్న నాగయ్య

గోవింద రావు పేట, ఏప్రిల్ 5 : సీపీఎం సీనియర్ నాయకుడు తుమ్మల భిక్షంరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. గోవింద రావు పేట మండల కేంద్రంలో శుక్రవారం తీగల ఆగిరెడ్డి అధ్యక్షతన భిక్షంరెడ్డి సంతాప సభ జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు ప్రమాణాల కనుగుణంగా సోషలిజం ఆశయ సాధనకు భిక్షంరెడ్డి జీవితాంతం కృషి చేశారని అన్నారు. ప్రజా ఉద్యమాలు నిర్మించే క్రమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, నాయకులు బండారు రవి, తుమ్మల వెంకటరెడ్డి, రంగయ్య, బందు సాయిలు, బీరెడ్డి సాంబశివ, రాజేందర్, సూడి శ్రీనివాసరెడ్డి, పొలడుగు వెంకటకృష్ణ, అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, అనసూర్య, సుధాకర్, చిట్టిబాబు, రఘుపతి పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా మల్లారెడ్డి



కాటారం, ఏప్రిల్ 5 : భారతీయ జనతా పార్టీ కాటారం మండల శాఖ అధ్యక్షుడిగా గంగారం గ్రామానికి చెందిన బందం మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి నియామక పత్రం జారీ చేసినట్లు మల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. బీజేపీ పటిష్ఠతకు కృషి చేసి పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాషాయ జెండా ఎగిరేలా ముందుకెళ్తానని పేర్కొన్నారు.

నీడ లేదు.. నీళ్లు లేవు..

(3వ పేజీ తరువాయి)

జాబ్ కార్డులు 7,387 ఉండగా, ప్రస్తుతం 1,519 మంది పనులకు వెళ్తున్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పని ప్రదేశంలో అందుబాటులో ఉంచుతున్నారు. ప్రభుత్వం నుంచి టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోయినా స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నీడ ఏర్పాటు చేస్తున్నారు. తాగునీరు కూలీలే వెంట తీసుకు వెళ్తున్నారు.

కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి. మండలంలో 9,426 జాబ్ కార్డులుండగా 8,174 యాక్టీవ్ కార్డులున్నాయి. మొత్తం జాబ్‌కార్డుల్లో 19,024 మంది కూలీలు నమోదై ఉండగా 15,121 మంది యాక్టీవ్ కూలీలు ఉన్నారు. ప్రస్తుతం 1500 మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. పనులు చేసే చోట కూలీలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. తాగునీరు బాధ్యత జీపీలకు అప్పగించగా అమలు కావడం లేదు. కూలీలు సొంతంగానే నీరు తీసుకెళ్తున్నారు. రేగొండ మండలంలో మొత్తం 24వేల జాబ్ కార్డులకు గాను 11వేల జాబ్ కార్డులు యాక్టీవ్‌గా ఉన్నాయి. మండలంలో ఎక్కడా కూలీలకు సదుపాయాలు లేవు. మహదేవపూర్ మండలంలో మొత్తం 10,053 జాబ్ కార్డులు ఉండగా, ప్రస్తుతం 1,351 మంది కూలీలు పనులకు వెళ్తున్నారు. గోవిందరావుపేట మండలంలో 8,257 జాబ్ కార్డులు ఉండగా 1,27,362 మంది కూలీలు నమోదయ్యారు. ఏటూరునాగారం మండలంలో 8,193 జాబ్ కార్డులకు గాను 1,10,516 మంది కూలీలు ఉన్నారు. ములుగు మండలంలో 17,531 జాబ్ కార్డులు, 1,27,586 మంది కూలీలు, వెంకటాపురం(నూగూర్) మండలంలో 11,146 జాబ్ కార్డులకు గాను 1,54,399 మంది కూలీలు ఉపాధి పొందుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో ఎక్కడా కూడా కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవు.